# జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ, పశ్చిమగోదావరి, ఏలూరు

ఫోన్ నెం:- 08812-226667

## అర్థసంవత్సరపు పరీక్షల కాలనిర్ణయ పట్టిక

**ఆర్.సి.నెం :- 3- డి.సి.ఇ.బి / 2012 తేది :-04-12-2012,**

## కాలనిర్ణయ పట్టిక

**ఆర్.సి.నెం :- 450/ ఆర్.వి.ఎమ్(ఎస్.ఎస్.ఏ)/సి1/2012-1, తేది: 17-11-2012, యస్.పి.డి, హైదరాబాదు వారి ఉత్తర్వుల ప్రకారము**

| రోజు / తేది | ఉదయం గం. 9.30 నుండి గం. 12.00వరకు<br>1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు |
|---|---|
| 07-01-2013 సోమవారం | తెలుగు / ఉర్దూ |
| 08-01-2013 మంగళవారం | ఆంగ్లము |
| 09-01-2013 బుధవారం | గణితము |
| 10-01-2013 గురువారం | పరిసరాల విజ్ఞానము |

పై పరీక్షలకు పాఠశాల విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్ వారు పంపిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్‌ను అనుసరించి నవంబరు నెలాఖరువరకు గల సిలబస్ నుండి మాత్రమే ప్రశ్నాపత్రములు ఇవ్వబడును. ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ 2012-13ను www.deowg.org నందు పొందువర్చబడినది. ప్రతీ ప్రధానోపాధ్యాయులు విద్యా విషయక క్యాలెండర్‌ను డౌన్‌లోడ్ చేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. తప్పనిసరిగా ఈ క్యాలెండర్ ప్రతీ పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద ఉండవలెను.

ప్రశ్నాపత్రములు ఈ క్రింద తెలిపిన మోడల్ పేపర్లననుసరించి ఉండును.

1. 1 వ తరగతి నుండి 5 తరగతి వరకు:- నిరంతర సమగ్ర మూల్యాంకనం విధానంలో (సి.సి.ఇ) మాదిరిగా ఉండును.

ది.03-01-2013న జిల్లాలోని అన్ని డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ నందు (ఉన్నత పాఠశాలల క్వార్టర్లీ, హాఫర్లీ ప్రశ్న పత్రములు పంపిణీ కేంద్రాల నుండి) పత్రములను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తీసుకొనవలెను.

స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక/ ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల వారి వద్దనుండి ది.06-01-2013వ తేదీన అన్ని ప్రశ్న పత్రములకు అధీకృత పత్రము ఇచ్చి ప్రశ్నా పత్రములు తీసుకొని పరీక్ష నిర్వహించవలెను.

జిల్లాలోని మండలవిద్యాశాఖాధికారులు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (అర్బన్), లు తమ పరిధిలోని అన్ని పాఠశాలలను పరీక్షలు జరుగు సమయంలో తనిఖీ చేసిన తరువాత పరీక్షలు ఏవిధముగా జరుగుతున్నాయో సమగ్ర నివేదికను ది.11-01-2013వ తేదీన సమర్పించవలెను.

విద్యార్థుల సమాధాన పత్రములు మూల్యాంకనము చేసి ది.23-01-2013న ఫలితములను సంబంధిత మండల విద్యాశాఖాధికాలకు అందజేయవలెను.

కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలకు ఆ పాఠశాలలోని విద్యార్థులను సంఖ్యననుసరించి ప్రశ్నపత్రములను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయవలెను.

ఈ కాలనిర్ణయ పట్టికను మండల విద్యాశాఖధికారులు తమ పరిధిలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల వారి ద్వారా అన్ని పాఠశాలలకు (అన్ ఎయిడెడ్ పాఠశాలలకు కాకుండా) అందజేయవలెను.

మిషనరీ పాఠశాలలకు ది.24-12-2012 సోమవారం నుండి ది.02-01-2013 బుధవారం వరకు క్రిస్టమస్ సెలవులుగా ప్రకటించడమైనది. ది.03-01-2013 అనగా గురువారం పాఠశాలలు పున:ప్రారంభించవలెను. మరియు ప్రభుత్వ / జిల్లా పరిషత్ / మండల పరిషత్ / మున్సిపల్ / ట్రైబల్ / ఎయిడెడ్ మరియు అన్‌ఎయిడెడ్ పాఠశాలలకు ది.11-01-2013 అనగా శుక్రవారం నుండి ది.20-01-2013 అనగా ఆదివారం వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ది.21-01-2013 అనగా సోమవారం పాఠశాలలు పున: ప్రారంభించవలెను.

(ఆర్.నరసింహారావు)
చైర్మన్, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ,
పశ్చిమగోదావరి , ఏలూరు.

ఈ ప్రతిని జిల్లాలోని ప్రాజెక్టు డైరెక్టర్, రాజీవ్ విద్యా మిషన్‌కు, ఉపవిద్యాశాఖాధికారులకు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (అర్బన్)కు, మండల విద్యాశాఖాధికారులకు, ప్రభుత్వ పరీక్షల సహాయక కమీషనర్‌కు, మున్సిపల్ కమీషనర్‌లకు, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ, కె.ఆర్.పురం, ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయడమైనది.